హైదరాబాద్ వార్త

చిన్నారుల్లో "వైరల్ ఫీవర్స్"

-డెంగ్యూ ,మలేరియా లక్షణాలతో ఆసుపత్రుల బాట

-ఇంట్లో ఒక్కరికి వస్తే ..అందిరినీ పీడిస్తున్న వైనం

-ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ బెడ్‌లు పుల్

-వాతావరణంలో మార్పులే కారణమంటున్న వైద్యులు

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:

కొద్దిరోజులుగా వాతావరణం మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. ఇలా సీజన్ మారినప్పుడల్లా సాధారణంగా రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడి చేస్తుంటాయి. ఇటీవల వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెద్దలతోపాటు చిన్నారులను వైరల్ ఫీవర్స్ వెంటాడుతున్నాయి. అడపా దడపా వర్షాలు కురవడం వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరంతోపాటు తలనొప్పి, వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుత్రుల్లో బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. నగరంలోని ప్రధాన ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రితోపాటు చిన్నపిల్లల ఆసుపత్రిగా పేరుగాంచిన నీలోఫర్‌లోనూ కేసుల సంఖ్య పెరిగిపోతుంది. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో రెండు మూడు రోజులైనా బెడ్ దొరకడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంట్లోని కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ఫీవర్ వస్తే ఇంటిల్లిపాది జ్వరం బారిన పడుతున్నారు. అయితే ఆస్పత్రులకు వస్తున్న బాధితుల్లో జలుబు, తలనొప్పి, జర్వంతోపాటు ఒళ్లు నొప్పులు కూడా ఉంటున్నాయి. దీంతో ఈలక్షలణాలు చూసి డెంగీ, చికెన్‌గున్యా, మలేరియాగా అనుమానించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. తీరా రిపోర్టుల్లో నెగెటివ్ రావడం ..వైరల్ ఫీవర్ అని తెలుతుండటం ఆయోమయానికి గురిచేస్తుంది. డెంగీ, చికెన్ గున్యాలో కనిపించే లక్షణాలే సాధారణ వైరల్ ఫీవర్ కనిపించడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డెంగ్యూ లక్షణాలు..

నగరంపై డెంగీ వ్యాధి పంజా విసురుతుంది. ముసురుతున్న వాతావరణంతో పాటు వ్యాధులు కూడా ముదురుతున్నాయి. హఠత్తుగా తీవ్రజ్వరం, కాళ్ల కదలించలేని పరిస్థితి ఉంటుంది. ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి. శరీరంపై దద్దుర్లు వస్తాయి. వాంతులు, వికారం ,కొన్నిసార్లు రక్తంతో కూడిన మలవిసర్జన, రక్తంలో ప్లేట్‌లేట్స్ తగ్గుదల ఉంటుంది. లక్షణాలు బట్టి వెంటనే చికిత్స తీసుకోవాలి. పూర్తిగా నయం అవుతుంది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీదకు తెస్తుంది.

మలేరియా లక్షణాలు ..

మలేరియా రెండు రకాలు ఉంటుంది. 1) మలేరియా ప్లాస్మోడియం వైవాక్స్(పీవీ), 2) ప్లాస్మోడియం పాల్సీఫారమ్(పీఎఫ్). వీటిలో ప్రమాదకరమైనది ప్లాస్మోడియం పాల్సీఫారమ్(పిఎఫ్). గతంలో ఇది ఎక్కడో ఆటవి ప్రాంతాల్లో కనిపించేది. కానీ ప్రస్తుతం నగరంలోనూ వ్యాపిస్తుడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వాటి లక్షణాలు ఎలాంఉంటాయంటే...దోమ కుట్టిన 10-14 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది. తలనొప్పి ఒళ్లు నొప్పులు ఉంటాయి. చలి జ్వరం, చెమటలు పట్టడం, కొన్నిసార్లు వాంతులు అవుతాయి. ఇలాంటి లక్షణాలు ఉంటే ఎలాంటి మందులు తీసుకోకుండా రక్తపరీక్షలు చేసుకోవాలి. మలేరియా అని తేలితే ప్రత్యేక ఔషదాలు అందిస్తారు. పూర్తిగా తగ్గిపోతుంది.

జాగ్రత్తలు;

దోమలు వృద్ధి చెందకుండా పకడ్భందీగా చర్యలు తీసుకోవాలి. వీటి కాటు బారిన పడకుండా చూసుకోవడం అన్నింటి కంటే చాలా కీలకం. బయటకు వేళ్లేటపుడు కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేసుకోవాలి. ఇంటి కిటికీలు, తలుపులకు దోమలు రాకుండా జాలీలను అమర్చుకోవాలి. చీకటి పడే సమయంలో కిటికీలు, తలుపులు తెరిచిఉండకుండా చూడాలి. ఇంట్లో ఉండే కూలర్లు, పూలకుండీల్లో తరచూ నీళ్లు మార్చాలి. వారానికి ఒకసారి పూర్తిగా ఎండిపోయే విధంగా చూడాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికిగుంటలు, కొబ్బరి చిప్పలు, తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలి. ఇందులో నీరు నిల్వ ఉంటే డెంగీ దోమలు పెరగడానికి కారణమవుతాయి. వ్యక్తిగత పారిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత అన్నిటి కన్నా ముఖ్యం. బయట నుంచి ఇంట్లోకి వచ్చేటపుడు కాళ్లు, చేతులు సబ్బుతో కడుక్కోవడం మేలు. ప్రతి రోజూ వేడి ఆహారం తీసుకోవాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చిన్న పాటి జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి తదితర లక్షణాలు ఏర్పడిన వెంటనే వైద్యుని తప్పనిసరిగా సంప్రదించాలి.

జిహెచ్ఎంసిని సందర్శించిన బీహార్ యువ ఐఎఎస్‌ల బృందం

-నగరంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 2023 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు ఎంపికై బిహార్ రాష్ట్రానికి కేటయించన యువ ఐపిఎస్‌లు జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడం కోసం నగరానికి వచ్చారు. ఈనెల 12నుంచి 17వరకు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌లో శానిటేషన్, వెటర్నరీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రెవెన్యూ, ఐటీ ఇంజనీరింగ్ వింగ్‌లో సిఆర్ఎంపి, మోడల్ గ్రేవ్‌యార్డ్, మార్కెటింగ్, ఎస్ఆర్‌డిపి, హెచ్‌సిటీ, ఎస్ఎన్‌డిపి ,లేక్ మేనేజ్‌మెంట్, ఈవిడిఎం విభాగాలల్లో బెస్ట్ ప్రాక్టీసెస్‌పై తెలుసకున్నారు. ఈసందర్భంగా ఆయా విభాగాల అడిషనల్ కమిషనర్లు ,హెచ్‌వోడిలు వారికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అలాగే విస్పర్ వ్యాలీ మహాప్రస్థానం, బన్సిలాల్ స్టెప్‌వెల్ వెళ్ళి పరిశీలన చేశారు. ఈబృందం 13వ తేదీ (మంగళవారం)ఉదయం అంబర్‌పేట్ ఎస్‌టిపి, ఉప్పల్ స్కైవాక్, ఉప్పల్ భగాయత్, మధ్యాహ్నం మల్కం చెరువు, దుర్గం చెరువు మైండ్‌స్పేస్ జంక్షన్ కేబుల్ బ్రిడ్జ్, బయోడైవర్సిటీ పరిశీలన చేయనున్నారు. అలాగే 14న ఎంఆర్‌డిసిఎల్ ఎండీతో ఇంటరాక్షన్ అతర్వాత రసూల్‌పురా మెట్రో స్టేషన్ నుంచి అమీర్‌పేట్ ఇంటర్ ఛేంజింగ్ స్టేషన్ వరకు వెళ్ళి పరిశీలిస్తారు. అలాగే 15న గోల్కొండ పోర్ట్ ,కుతుబ్‌షాహీ టూంబ్స్,శిల్పారామం, చౌమల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్‌లో పర్యటిస్తారు. తదనంతరం దుండిగల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ,సిఅండ్‌డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ జీడిమెట్ల సంబంధిత అధికారులతో ఇంటరాక్షన్ అవుతారు.

17న హెచ్ఎండీఏ కమిషనర్, వాటర్‌వర్క్స్ ఎండీతో ఇంటరాక్షన్ అవుతారు. సాయంత్రం హిమాయత్‌నగర్ సాగర్ కొత్వాల్‌గూడలోని ఈకో పార్కును సందర్శించనున్నారు.

జిహెచ్ఎంసిలోని వివిధ విభాగాల అధికారులతో బిహార్ యువ ఐఏఎస్‌ల బృందం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెరగాలి

- జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్, ఆగస్టు12, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు పిల్లలకు నాణ్యమైన విద్యాభోదన జరిగేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేసేందుకు 'కాఫీ విత్ కలెక్టర్' కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. 200 మంది విద్యార్థులకు పైబడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు శాతాన్ని ఈ వారం పెంచిన 10 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'కాఫీ విత్ కలెక్టర్' కార్యక్రమంలో ఆయన భేటీ అయ్యారు. ప్రధానోపాధ్యాయులతో కలిసి కాఫీ తాగుతూ, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే చర్యల గురించి చర్చించారు. పిల్లలకు చదువుతో పాటు ఆటలు, ఇతర కళల్లో కూడా ప్రోత్సాహం లభించాలని, అప్పుడే వారి భవిష్యత్తు సక్రమ పద్ధతిలో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల పనితీరు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో హాజరు శాతం పెంచిన హిమాయిత్ నగర్, సైదాపూర్, అమీర్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మలక్ పేటలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాల, మారేడుపల్లి మహిళా ప్రభుత్వ పాఠశాల, తిరుమలగిరి, ఖైరతాబాద్, అంబర్‌పేట ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పనితీరుని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం మరింత పెరిగేలా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ ఆర్. రోహిణీ, జివి గుప్తా, ప్రధానోపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

కోల్‌కతాలోని ఆర్‌జికార్ మెడికల్ కళశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటనపై గాంధీ హాస్పటల్‌లో జూడాలు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీ దృశ్యం

కైలాసగిరిని సాక్షాత్కరించిన నృత్యదీక్షాలయ

విద్యార్థుల నృత్యప్రదర్శనల్లో ఒక దృశ్యం

రవీంద్రభారతి, ఆగస్టు 12 ప్రభాతవార్త :

రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ కూచిపూడి శిక్షణా సంస్థ నృత్యదీక్షాలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంస్థ విద్యార్థి విద్యార్థినులు సంప్రదాయ నృత్య కళాకృతులను అత్యంత సుందరం, రమణీయంగా ప్రదర్శించి పరమశివుని కైలాసగిరిని సాక్షాత్కరింపజేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు శారద భుజంగం; పూర్వరంగ విధి; పార్వతి నందనం; రామాయణశబ్దం; సకలలోక నాయకి; నమఃశివాయతే; పాహిం; వందే మీనాక్షి; తిల్లానా చివరిగా మంగళం అంశాలతో నృత్యార్పణ కావించి విచ్చేసి అశేష కళాప్రియుల మన్ననలను, ప్రశంసలతో శుభాశీస్సులు అందుకున్నారు. వి.కె.వి.పి.దీక్షితులు నట్టువాంగం, డి.ఎస్.వి.శాస్త్రిన గాత్రం; కె.రాజగోపాలాచార్య మృదంగం, ఆర్.దినకర్ వయోలిన్, వి.బి.ఎస్.మురళి వేణువు, కె.శశిధర్ వీణలతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను అత్యంత శోభయమానం కావించి రక్తికట్టించారు. చివరిగా సంగీత ఉపాధ్యాయని ఎ.వి.ఎల్.బాలాత్రిపుర సుందరి విద్యార్థులు చక్కటి గానామృతాన్ని పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డా. అనుపమ కైలాష్, కళాశ్రీ డా. పి.రమాదేవి, డా. వేదాంతం వెంకటనాగ చలపతిరావులు హాజరై ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను, సంస్థను, వారి గురువులను ఎంతగానో అభినందించారు.

జూపార్కులో సోమవారం ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన ఆహార పదార్థాలను ఎనుగులకు పెట్టిన దృశ్యం

వ్యాపారవేత్త నుంచి రూ 50 లక్షల స్వాహా

-పలువురు వ్యక్తులపై కేసు నమోదు

మలక్‌పేట ఆగస్టు 12 ప్రభాతవార్త:

ఓ కార్యక్రమ నిర్వహనికి సంబంధించి ఈవెంట్ మేనేజర్ డబ్బులు తీసుకుని స్వాహా చేశాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడు దింతుల రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జన్మదిన వేడుకల నిర్వహణ కోసం ఈవెంట్ మేనేజర్‌కు రూ.50 లక్షలు ఇచ్చారు. కాగా వ్యాపారవేత్త సమీప బంధువు మరణించడంతో జన్మదిన వేడుకలను రద్దు చేసుకోగా వ్యాపారి వద్ద తీసుకున్న నగదు ఇవ్వకపోవడంతో బాధితుడు చైతన్యపురి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దిల్‌శుక్‌నగర్ శాలివాహననగర్‌కు చెందిన వ్యాపారవేత్త దిండుల రాజశేఖర్‌రెడ్డి తన జన్మదిన వేడుకల నిర్వహణ కోసం ఈవెంట్ మేనేజర్ సుమంత్‌రెడ్డిని సంప్రదించాడు. ఈవెంట్ నిర్వాహకుడు సుమంత్‌రెడ్డి తన తల్లిదండ్రులు విక్రమ్‌రెడ్డి సావిత్రిలను పిలిపించగా తమకు ప్రముఖ నటి బాగా తెలుసునని పలు ఈవెంట్లకు ఆమెను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలుస్తామని ఆ నటి ఈవెంట్‌కు వస్తే రూ.30 లక్షలు తీసుకుంటుందని, స్టార్‌హోటల్‌లో కార్యక్రమం నిర్వహించడానికి రూ.20లక్షలు అవుతుందని చెప్పడంతో రాజశేఖర్‌రెడ్డి వారిని విశ్వసించి రూ.50 లక్షలు నగదు ఇచ్చారు. ఈ క్రమంలో రాజశేఖర్‌రెడ్డి సమీప బంధువు ఆకస్మాత్తుగా మరణించడంతో జన్మదిన వేడుకలు రద్దు చేసుకున్నారు. స్టార్ హోటల్కు రూ.5 లక్షలు, నటికి రూ. 10 లక్షలు అడ్వాన్సుగా ఇవ్వడం జరిగిందని అవి తిరిగి ఇవ్వడం జరగదని ముందే చెప్పారు. రూ.15 లక్షలు తిరిగి ఇవ్వబడదనే షరతును అంగీకరిస్తూ మిగిలిన రూ.35 లక్షలు డిసెంబర్ 2022 నాటికి తిరిగి ఇస్తామని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్నిసార్లు చెల్లించాల్సిన నగదు గురించి అభ్యర్థించిన ఎంతకు ఇవ్వకుండా మోసం చేశాడని రాజశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం తనకు ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే చెల్లించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ చైతన్యపురి పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ట్రాలీ ఆటో బోల్తా ... వ్యక్తి మృతి

గచ్చిబౌలి, ఆగస్టు 11 ప్రభాతవార్త

సంఘటనా స్థలిలో ప్రమాదానికి కారణమైన ఆటో

వాటర్ క్యాన్‌ల లోడుతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా కొట్టి రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి మీద పడడంతో తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రం ముజఫర్‌నగర్ ప్రాంతానికి చెందిన ముకేష్ కుమార్ మిశ్రా(32) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి ఐటి కారిడార్ పరిధిలోని ఆర్ఎంజెడ్ భవనంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. హఫీజ్‌పేటలోని సోఫియా వాటర్ డిస్ట్రిబ్యూటర్ రమేష్ వద్ద బీహార్‌కు చెందిన ఆదిల్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం తెల్లవారుజామున ఆటో ట్రాలీలో వాటర్ క్యాన్‌ల లోడ్ తీసుకొని మైహోం భుజా లింకు రోడ్డు మీదుగా ప్రధాన రహదారి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఆటోను వేగంగా, నిర్లక్ష్యంగా నడుపడంతో అదుపుతప్పిన ఆటో రహదారిపై పల్టీ కొట్టింది. అదే సమయంలో ముకేష్ కుమార్ మిశ్రా రహదారి మీద నడుచుకుంటూ వెళ్తుండగా, బోల్తా పడిన ఆటో ముకేష్ కుమార్ మీద పడింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ముకేష్ కుమార్ సంఘటనా స్థలిలోనే మృతిచెందగా, ఆటో డ్రైవర్ ఆదిల్ సంఘటనా స్థలి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బండ్లగూడలో రోడ్డు ప్రమాదం

-ముగ్గురు మృతి

హైదరాబాద్, ఆగస్టు12, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన పాతబస్తీ బండ్లగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, పాతబస్తీ సైదాబాద్ సాయిరామ్ కాలనీకి చెందిన బ్యాగారి శ్రీహరి(48), సందీప్(20), అభిలాష్(20) లు సోమవారం తెల్లవారుఝామున ద్విచక్ర వాహనంపై సైదాబాద్ నుంచి బండ్లగూడా మీదుగా మైలర్‌దేవపల్లికి వెళ్తున్నారు. మితిమీరిన వేగంతో వెళ్తున్న వారి వాహనం అదుపు తప్పి సాదాన్ హోటల్ రహదారిలోని ఒక డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సందీప్, అభిలాష్‌లు అక్కడికక్కడే మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్యాగారి శ్రీహరి ప్రాణాలు విడిచాడు. ఈ మేరకు బండ్లగూడా పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలి

బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త

పెండింగ్ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం రాంగోపాల్‌పేట కళాసీగూడా లో వివిధ శాఖల అధికారులతో కల్సి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. కళాసీగూడా నాలా వెంట సీవరేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేసి రోడ్డు నిర్మించకం పోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికలకు ముందే రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని,వెంటనే పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వాటర్‌వర్క్స్ శాఖ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్ కళాసీగూడ లో పర్యటిస్తున్న సమయంలో పలు చోట్ల వ్యర్థాలు,చెత్త గుట్టలు గా కనిపించడంతో వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాలం కావడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేసారు.దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడంతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా తమకు నల్లాల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం అయి వస్తుందని,స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట డీసీ వి.సమ్మయ్య,ఈఈ సుదర్శన్,వాటర్‌వర్క్స్ జీఎం ఆశిష్,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జునగౌడ్,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్,నాయకులు కిషోర్ కుమార్,ఆంజనేయులు,విజయ్,కోటేశ్వర్‌గౌడ్,బస్తీ వాసులు దేవేందర్ చారి.చందు చారి తదితరులు పాల్గొన్నారు.

కళాసీగూడా లో పర్యటిస్తూ సమస్యలు తెల్సుకుంటున్న ఎమ్మెల్యే తలసాని

గంజాయి నూనె తరలిస్తున్న స్మగ్లర్లు అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు12, ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా నగరంలో గంజాయి వంటి మత్తు పదార్థాల స్మగ్లర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. తెలంగాణని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చూసేందుకు బృందాలుగా విధులు నిర్వహిస్తున్న నగర పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆపరేషన్ ధూల్‌పేటని అమలు పరిచి రేయింబవళ్ళు తేడా లేకుండా పాత బస్తీలో ప్రత్యేక పోలీసు బృందాలు వరుస దాడులు చేశారు. తాజాగా రాచకొండ పోలీసులు భారీ ఎత్తున గంజాయి నూనె పట్టుకున్నారు. రాచకొండ కమిషనర్ జి.సుధీర్‌బాబు కథనం ప్రకారం, సోమవారం తెల్లవారుజామున గుట్టు చప్పుడు కాకుండా 13 కిలోల గంజాయినూనె(హ్యాష్ ఆయిల్)తో ఇద్దరు నిందితులు రెడ్ హ్యాండెడ్‌గా ఎస్ఓటీ పోలీసులకు చిక్కారు. ఒక కిలో గంజాయి నూనె తీయడానికి దాదాపు 40 కేజీల గంజాయిని ఉపయోగిస్తారని, పట్టుబడిన గంజాయి నూనె కోసం సుమారు 560 కిలోల గంజాయిని వినియోగించినట్లు కమీషనర్ పేర్కొన్నారు. పట్టుబడిన సరుకు విలువ మార్కెట్లో దాదాపు రూ.11కోట్ల వరకూ ఉంటుందని చెప్పారు. నిందితులు విశాఖపట్నానికి చెందిన వంచుర్బ కొండబాబు(30), అన్నవరానికి చెందిన వంచుర్బ బాలకృష్ణ(20) లుగా పోలీసులు గుర్తించారు. పాత నేరస్థులైన వీరిద్దరికీ బంధుత్వం ఉన్నట్లు, ఈజీ మనీ కొరకు డ్రగ్ స్మగ్లర్లుగా మారినట్లు తెలపారు.

గంజాయి నూనెని ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రాంతాల నుంచి సేఖరించి బెంగుళూరులోని కొనుగోలుదారులను హైదరాబాద్ రప్పించి విక్రయిస్తుంటారని పేర్కొన్నారు. నిందితులు తక్కువ రేటుకి గంజాయి నూనెని కొనుగోలు చేసి, బెంగుళూరులో పది రెట్లు ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. కొండబాబు, బాలకృష్ణలకు తాజాగా బెంగుళూరు నుంచి ఆర్డర్ రావడంతో, అన్నవరం నుంచి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న చాదూరు మామిడికొండలు ప్రాంతం నుంచి గంజాయి నూనెని సేఖరించినట్లు సమాచారం. 13.5కిలోల గంజాయి నూనెని డబ్బాల్లో సీల్ చేసి తరలిస్తుండగా, భాగ్యనగర శివారుల్లో పోలీసులకు పట్టుబడ్డారు. సోమవారం తెల్లవారుఝామున పెద్ద అంబర్‌పేట ప్రాంతంలోని ఓఆర్ఆర్ దగ్గర తాజా ఫుడ్స్ హోటల్ వద్ద కొనుగోలుదారుడి గురించి ఎదురు చూస్తున్న నిందితులు, అటుగా వచ్చిన హయత్ నగర్ బృందాలకు, ఎల్‌బీ నగర్ ఎస్ఓటీ పోలీసులకు చిక్కారు.

వీరు అరెస్టయిన సమాచారం అందడంతో బెంగుళూరుకు చెందిన కొనుగోలుదారుడు పరారయ్యాడు. గంజాయి నూనెతో పాటు నిందితుల నుంచి 2 మొబైల్‌ఫోన్లు, రూ.2 వేలు నగదు, కిలో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

-కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ సునీత

కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ జి.సునీతను సత్కరిస్తున్న ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహా, కమతం యాదగిరి తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ జి.సునీత అన్నారు. సోమవారం ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహా, కమతం యాదగిరి, వర్కింగ్‌ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్‌ల బృందం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన జెసిఎల్‌ను కలిసి అభినందించారు. జంటనగరాల్లో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను నిత్యం దృష్టిసారించి కార్మికులకు మేలు చేసేపద్దతిలో కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో అనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.

గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్

-నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ అని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అన్నారు. సోమవారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ జయంతి కార్యక్రమం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది పాలపంచుకున్నారని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, సంస్థ కార్యాలయం, సాంకేతిక, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

తార్నాకలో బిజెపి తిరంగా బైక్ ర్యాలీ

తార్నాకలో తిరంగ యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మేకల సారంగపాణి

తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త: బిజేపీ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో తార్నాకలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్పోరేటర్‌లు సుప్రియ గౌడ్, సుచిత్ర, దీపికా, కంటెస్టెడ్ కార్పోరేటర్‌లు మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, మేకల సుజాత, అనూష, సరోజ, లక్ష్మిదిలారి, యాదమ్మ, దీపీకా ముదిరాజ్, రాజు, రాము వర్మ, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ప్రతిభకనబర్చడం అభినందనీయం : తలసాని

అథ్లెటిక్స్‌లో మెడల్ సాధించిన ఏఎస్ఐ శ్యామలను అభినందిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: విధి నిర్వాహనతో పాటు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న మెడల్స్ సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సైఫాబాద్‌లో ట్రాఫిక్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్యామల గత నెల 12,24 తేదీల్లో ఆమెరికాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో భారత్ తరుపున శ్యామల బ్రాంజ్ మెడల్‌ను గెలుచుకుంది. సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తాను అథ్లెటిక్స్‌లో గెలుచుకున్న బ్రాంజ్ మెడల్‌ను సాధించుకున్నానని వివరించగా శ్యామలను అభినందించారు.

రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి

-తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాస్

తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌ను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వారి అభ్యున్నతి కోసం తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ అన్నారు. సోమవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వక్కలంక శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర నిర్వాహక అధ్యక్షుడు మోతుకూరి రామేశ్వరరావు, గౌరవ సలహాదారు బోరుబట్ల హనుమంతచారి, ప్రధాన కార్యదర్శి గాడిచేర్ల నాగేశ్వర సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయసారధి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, క్రమశిక్షణా కమిటీ చైర్మన్ నిమిలి కొండ కిరణ్ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు. పేద బ్రాహ్మణులకు అండగా ఉంటూ వారికి తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య గ్రేటర్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్, వంశీ, శశిధర్, మహిళా ప్రతినిధులు కల్పవల్లి, లోకవాణిశ్రీ,జయతులసి,అనీల్,భాస్కరమూర్తి,రఘునందన్, విజయలక్ష్మి , జయప్రకాశ్, స్వరూప్‌రాజ్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

బోయిన్ చెరువు పనులను వెంటనే ప్రారంభించాలి : ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త

పెండింగ్ లో నిల్చిపోయిన బోయిన్ చెరువు పనులను సత్వరమే ప్రారంభించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు.కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌బోయిన్ పల్లి లో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులతో కల్సి బోయిన్ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ది చేసిన బోయిన్ చెరువు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని,జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేసామన్నారు.ఫిర్యాదు మేరకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ అభివృద్ది పనులకు కావాల్సిన నిధులను అధికారులతో చర్చించి మంజూరు చేస్తామని హామీ

బోయిన్‌చెరువు పనులను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

ఇచ్చారన్నారు.రాబోయే బతుకమ్మ,దసరా పండుగలను మరియూ వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని చెరువు పనులను ముమ్మరం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్,నరేంద్రగౌడ్, మక్కల నర్సింగ్‌రావు.ఇజాజ్,హరినాథ్ పాల్గొన్నారు.

రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆకర్షణకు ఆహ్వానం

సంజీవరెడ్డి నగర్,

ఆగస్ట్12, ప్రభాతవార్త

భారత రాష్ట్రపతి కార్యాలయం నుండి సతన్‌నగర్ లోధా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న కేరళకు చెందిన సతీష్ కుమార్తె ఆకర్షణకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆహ్వానం అందిందని సతీష్ తెలిపారు. ఈ అవకాశాన్ని పొందినందుకు వారు చాలా గర్వంగా సంతోష:గా ఎంతో ఉత్సాహంగా ఉన్నామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆకర్షణ కూడా హర్ ఎక్స్‌లెన్సీ, ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముతో కలిసి భోజనం చేసే ప్రత్యేక గౌరవాన్ని పొందుతుందని తెలిపారు. భారత దేశం అంతటా ఎంపిక చేయబడిన 23మంది వ్యక్తులలో ఆకర్షణ ఎంపికైందని తెలిపారు.

ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ 50వ వ్యవస్థాపక దినోత్సవం

నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ తన 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అనేక అకడమిక్, నాన్ అకడమిక్ సెషన్స్‌తో ఘనంగా నిర్వహించుకొన్నట్లు చాప్టర్ చైర్మన్ సిఎస్ గామిని లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. ఇందులో భాగంగా కెరీర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, విద్యార్థుల కోసం పారిశ్రామిక సందర్శన, ఆరోగ్య శిబిరంలతోపాటు ఇన్‌స్టిట్యూట్ సభ్యులు, విద్యార్థులు ఆగస్టు 1 నుండి 15వ తేదీవరకు 15రోజులపాటు రక్తదాన శిబిరం చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే కరో వర్సెస్ కంపెనీల చట్టం 2013 అనే అంశంపై అకడమిక్ సెషన్‌ను రెండు విభాగాలుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావిడియా మాట్లాడుతూ స్థూలస్థాయిలో పరిశ్రమలో కంపెనీ సెక్రటరీలు పోషించిన పాత్రను తెలుపుతూ కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ గవర్నెన్స్ వ్యవహారాలు, కార్పొరేట్ వ్యూహాలలో నిపుణులు వారి పాత్రను విశదీకరించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, ఐసిఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సిఎస్ రాజవో లు వెంకటరామన్, ఐసిఎస్ఐ-ఎస్ఐఆర్‌సి కార్యదర్శి సిఎస్ మహదేవ్ తిరినగరి, చాప్టర్ కార్యదర్శి సిఎస్ శిల్పాబంగ్, టి.లలితాదేవి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చివరిగా ఛైర్మన్‌లు, కార్యదర్శులు, వృత్తిలోని సీనియర్ సభ్యులు, మాజీ నాయకులను ఘనంగా సన్మానించారు.

హత్య కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడు అరెస్టు

సంజీవ్‌రెడ్డి నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త

హత్యకు గురై మరణించిన నీలి వెంకట రమణ కేసు గురించి సోమవారం ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీర్‌పేట్ లోని బల్కంపేట రోడ్డు వైపు హనుమయోగ లక్ష్మీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి బాలుర వసతి గృహం రెండవ అంతస్తులో రూమ్ నెంబర్ 10లో హాస్టల్‌లో ఉంటున్నటువంటి నీలి వెంకటరమణ (38) రవీంద్ర భారతి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. గత నెల 27వ తారీఖున దాదాపు 11గంటల సమయంలో హత్యకు గురైన వెంకటరమణ అతని రూమ్మెట్స్ కలిసి భోజనం చేశారని అనంతరం వారి బెడ్లపై వారు పడుకొని నిద్రిసునతన్న సమయంలో మద్యం తాగి వచ్చినటువంటి కింజంగి గణేష్(27) తలుపు వేసుకుని పడుకొని ఉన్న వెంకటరమణను లేచి డోర్ తీయమని కాలుతో డోర్‌ను తన్నుతూ శబ్ధాలు చేస్తూ డోర్ కోరడం, తాగి ఎందుకు వస్తున్నావ్ అని గణేష్‌ను అడిగినందుకు ప్రణాళిక ప్రకారమే హత్య చేయడానికి పూనుకున్నట్లు తెలి

విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటరమణ

పారు. ప్లాన్‌లో భాగంగానే చాకుతో పొడిచి హత్య చేసి, గణేష్ వేరే రాష్ట్రానికి వెళ్లిపోయి, అక్కడ ఉండటానికి ఎక్కడ కుదరకపోవడంతో మళ్లీ తిరిగి హైదరాబాద్ వచ్చాడు. ఈ క్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఈ జంగయ్య, ఎస్సార్‌నగర్ పోలీసు బృందం సంయుక్తంగా సోమవారం కూకట్‌పల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్ పెక్టర్ ఇ.జంగయ్య, ఎస్సార్ నగర్ ఇన్స్ పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మహిళా వైద్యురాలిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

కోల్‌కత్తాలో మెడికల్ కళాశాలలో మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష నాయుడు డిమాండ్ చేశారు. మనం ఏలాంటి సమాజంలో ఉన్నాం ?, విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన సంఘటన మానవ సమాజానికి సిగ్గు చేటని, ఇంతటి ఘోరానికి పాల్పడిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించకపోతే సమాజానికి చట్టాలపైన ప్రభుత్వాలపైన నమ్మకం ఉండదని, కిరాతకులు పెరిగిపోతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి కంప్యూటర్ యుగంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎందుకు జరుగుతున్నామో డాక్టర్లు ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. పని ప్రదేశాల్లో పటిష్టమైన భద్రత లేకపోవడమే కారణమా? లేక సరైన విద్యా లేకపోవడం వల్ల పిల్లల మనస్తత్వం యొక్క సరికాని అభివృద్ధి లేదా సహచరుడు మానవుని పట్ల సానుభూతి లేకపోవడమా ? లేదా విస్తారమైన సామాజిక ప్రతికూల ఆలోచనా ప్రభావం ? ఇక్కడ ఎవరిని నిందించాలని లక్ష నాయుడు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా అన్ని చట్టాలను పూర్తి చేసి మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కాపాడే వైద్యులకే భద్రత లేకపోతే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఈ విషయంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుని మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో హెచ్ఐవి కేసులలో యువతే అధికం

ప్రసంగిస్తున్న రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఐవి కేసులలో యువత అధికంగా ఉన్నారని, ఇది మంచి దికాదని రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి ఆందోళన వ్యక్తం చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్

-రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి

నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. యువత పెడదారిన పడకుండా మంచి ఆరోగ్యవంతమైనటువంటి అలవాటును కలిగి ఉండి హెచ్ఐవిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఐజిసి వి.రవికుమార్, జాయింట్ డైరెక్టర్‌లు చంద్రారెడ్డి, వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ రాజేష్‌కుంద్ర, ప్రిన్సిపాల్ శేఖర్, సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జె.డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పై సంవత్సరాల తరువాత సిసి రోడ్డుకు మోక్షం

నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త:

సుమారు 30 సంవత్సరాల తరువాత నాచారం వార్డు కార్యాలయం నుంచి కల్లు కంపౌండ్ వరకు తిరిగి తార్నాక బార్డర్ రోడ్డు వరకు ఎట్టకేలకు సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తీసుకున్న ప్రత్యేక చొరవతో రూ. 65 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పోరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకుపల్లి రమణా రెడ్డి, రాంచందర్, గణేష్, కట్ట బచ్చన్న గౌడ్, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్ పెక్టర్ విజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రాణాలను తీస్తున్న కుక్కలను నియంత్రించాలి

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

వీధికుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, నగరంలో కుక్కల దాడులతో ఆనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారని గుర్తు చేశారు. పిసి కందులను వీధి కుక్కలు చీల్చి ప్రాణాలను తీసిన సంఘటనలు కళ్ళముందే జరుగుతున్న పాలకులు పట్టించుకోకపోవడం ఏలా ? అని ఆయన ప్రశ్నించారు. వీధి కుక్కల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రులలో బాధితులకు అవసరమైన మందుల అందుబాటులో ఉంచాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మహత్మ నగర్‌లో ఘనంగా మహంకాలి వార్షికోత్సవ వేడుకలు

కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 6వ వార్డు మహత్మ నగర్‌లోని శ్రీ మహంకాలి ఆలయ 16 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాద్రి, ప్రేమ్ ముదిరాజ్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పలహార బండి ఊరేగింపులో కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి లోహియ నగర్ శివ, మహేశ్, సాగర్, రాము, వేణు, కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన బద్రినాథ్ యాదవ్, ఆర్.డి. నాగేశ్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంబేద్కర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: యువత ఆరోగ్యంగా ఉంటూ మంచిఅలవాట్లను కలిగి ఉండి హెచ్ఐవిని నిర్మూలించాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ కళాశాల నుంచి సుందరయ్య విజ్ఞానకేంద్రం వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని హైమావతి ప్రారంభించి ప్రసంగించారు. సంస్థ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ జెండా ఆవిష్కరించి ప్రారంభించి ప్రసంగించారు. కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, ఎన్.కుమారస్వామి, మహిళావిభాగం ప్రతినిధి ఎన్.స్వప్న, వాలటీర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పును రీకాల్ చేయాలి

అభివాదం చేస్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రీకాల్ చేయాలని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను మార్పులు చేయకుండా రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ పొందుపరిచి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రతి సందర్భంలో రాజ్యాంగాన్ని చేతుల్లో పెట్టుకుని తిరుగుతున్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తూట్లు పొడిచే విధంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుపై వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని, అలాగే అన్ని రాజకీయ పార్టీలు కూడా తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 21న జరిగే 'భారత్ బంద్'కు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ బంద్‌లో ఎస్సీ, ఎస్టీ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌ల పట్ల పూర్తి చిత్తశుద్ధితో రాజ్యాంగ బద్ధంగా నడుస్తామని ప్రకటిస్తున్న మోదీ రాజాంగానికి వ్యతిరేకంగా వచ్చిన ఈ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో సంఘం నాయులు రావుల విజయ్‌కుమార్, సి.హెచ్.ఆంజనేయులు, దాసరి విశాల్, కె.లావణ్య,ఎం.వేణుగోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

నునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఐటియుసి నేతలు

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త: జంటనగరాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం దృష్టి సారించి కార్మికులకు మేలు చేయాలని హైదరాబాద్ జంటనగరాల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు నూతనంగా నియమితులైన జి.సునీతకు ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం నగర అధ్యక్షుడు ఎం.నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి కార్మిక శాఖ కార్యాలయంలో ఆమెను కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమెకు వివరించారు. రాబోయే రోజుల్లో ఆనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నూతనంగా నియమితులైనందున కార్మిక వర్గ సమస్యలపై చర్చించి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఆమెను కలిసిన వారిలో ఎఐటియుసి నాయకులు పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్ తదితరులు ఉన్నారు.

మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి కన్నుమూత

-మృతదేహానికి కెటిఆర్ నివాళులు

నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, చిత్రంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త: మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి జస్టిస్ బండశ్రీహరి సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బిఎస్.ప్రసాద్ ఇంటికి వెళ్లారు. బండ శ్రీహరి పార్థివదేహానికి కెటిఆర్ నివాళులు అర్పించి బిఎస్.ప్రసాద్‌తో పాటు వారి కుటుంబ సభ్య

విద్యార్థులకు క్రమశిక్షణ మండలి..

జీడిమెట్ల, ఆగస్ట్ 12, ప్రభాతవార్త

అపురూపకాలనీ టివిఆర్ మోడల్ హై స్కూల్‌లో విద్యార్థుల క్రమశిక్షణ మండలి కార్యక్రమాన్ని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెడ్‌బాయ్ హెడ్ గర్ల్ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ రత్నాకర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హై స్కూల్ లెవెల్‌లో అవర్చుకున్న విద్యా, విజ్ఞానం, క్రమశిక్షణ లక్షణాలు సమాజంలో గౌరవం పొందేలా జీవినశైలికి కొత్త బాటలు వేస్తుందని అన్నారు. అనంతరం వంశీరెడ్డి మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో విద్యార్థులు ఎదిగి పాఠశాల, తల్లిదండ్రులు గర్వపడేలా మంచి విద్యా కుసుమాలుగా ఏదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సబ్‌ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ

నిజాంపేట్, ఆగస్ట్ 12, ప్రభాతవార్త

నిజాంపేట్ విజ్ఞాన జూనియర్ కాలేజీలో, మినిస్టరీ ఆఫ్ సోషల్ జస్టీస్, ఎంపవర్మెంట్, తెలంగాణ ప్రభుత్వం సూచన మేరకు సోమవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కాలేజీ డ్రగ్స్ కమిటీ సమక్షంలో కమిటీ ప్రెసిడెంట్, ప్రిన్సిపల్ ప్రాన్సిస్‌లు విద్యార్థులచే మాదకద్రవ్యాల నివారణకోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత లని, మీ పరిసర ప్రాంతాలల్లో ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు కనిపించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలపాలన్నారు. కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్, జార్జి ప్రసన్న, శ్రీనివాసరావు, డ్రగ్స్ నిర్మూలనకు కొన్ని సూచనలు చేశారు. విద్యార్థులతో తెలుగులో, ఆంగ్లంలోను ప్రతిజ్ఞ చేయించారు.

వర్షానికి నిలిచిన నీరు

కొద్దిపాటివర్షానికి గౌలిగూడ టెలిఫోన్ ఎక్ఛేంజ్ కార్యాలయం ముందు నిలిచి పోయిన వర్షనీరు.

బేగంబజార్,ఆగస్టు 12 ప్రభాతవార్త:

నగరంలో సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి గోషా మహల్ నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారులు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.రోడ్లపై మోకాళ్ల లోతు నీళ్లు చేరడంతో ప్రధాన రహదారులన్నీ వర్షనీరు నిలిపోయాయి.డ్రైనేజీలు నిండి మురికినీరుపైకి వచ్చాయి.ఆయా కురిసిన వర్షానికి గోషా మహల్ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులైన ఎంజె మార్కెట్‌చౌరస్తా,రంగ్‌మహల్‌చౌరస్తా,అప్జల్‌గంజ్‌చౌరస్తా,ముస్సీంజంగ్‌పూల్‌చౌరస్తా,పురానాపూల్ చౌరస్తా, గౌలిగూడ,సిబిఎస్ తదితర ప్రాంతాలలోపాటు లోతట్టు ప్రాంతాలైన చాక్నవాడి, జోషివాడి, ఆర్యసమాజ్, భగవాన్‌గంజ్, జుమ్మెరాత్ బజార్, దేవినగర్, జీన్సి చౌరాహి,జాంబాగ్,ఉస్మాన్‌గంజ్,ఇందిరానగర్‌లు వర్ష ం నీటి మూలంగా ప్రజలు అనేక అవస్థలకుపాలయ్యారు దీనికి తోడు డ్రైనీజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం నీరు నెమ్మదిగా పారాయి.అంతేకాకు ండా వర్షం నీటి కాలువలలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని సక్రమంగా తొలగించకుండా ఉంచడంతో వర్షం కురిసిన ప్పుడల్లా నగరంలో ఇదే పరిస్థితి నెలకొంటుంది.వర్షం నీరు సాఫీగా వెళ్లడానికి మహానగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు శాశ్వత పరిష్కారం చెపట్టడంలేదని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. భారీ వర్షం కురిసిస్తే వర్షనీరు సాఫీగా పోకుండా రోడ్లపై నిలిచి పోవడంతో కుంటలా మారుతుంది.

విజేతలకు బహుమతులు అందజేత

పంజగుట్ట, ఆగస్టు12 (ప్రభాతవార్త):

పంజగుట్ట దుర్గానగర్‌కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంట్‌లో 10 టీంలు పాల్గొనగా విన్నర్ టీంగా హరి,నాగేష్, రన్నరప్ టీంగాజ రీన్,జోషిలు నిలిచారు. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి విజేతలను అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు సుబ్బారావు, సంతోష్,అమరేశ్వర్, జోగారెడ్డి,లతో పాటు కాలనీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

హాస్యపు జల్లులతో తడిసి ముద్దయిన ప్రేక్షకులు..

పంజగుట్ట, ఆగస్టు 12 (ప్రభాతవార్త):

మాజీ ఆర్మీ అధికారి కెప్టెన్ అహ్మద్ రచించిన హాస్యభరిత నాటకం బాసిరి మాతాకీ జై ను రోడ్డువేజ్, థ్రీటోప్లే ధియేటర్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని లమాకాన్‌లో ప్రదర్శించారు.ఈ నాటకం ఆద్యంతం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది.అలనాటి హిందీ పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.నలభై ఐదు నిమిషాల పాటు సాగిన ఈ నాటకం ప్రేక్షకులకు అద్భుత మెసేజ్‌నిచ్చింది. హిందీ థియేటర్ భాషారంగంలో పనిచేస్తున్న కెప్టెన్ అహ్మద్ ఈ నాటకాన్ని రచించారు.ఈ సందర్భంగా నటి పూనమ్ గులేచా మాట్లాడుతూఈ ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు. త్వరలో ఈ నాటకాలు పుస్తకరూపంలో రానున్నాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఆ.ర్.కె

4వ వార్డు పికెట్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ రామకృష్ణ తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న ఎసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ తెలిపారు. సోమవారం 4వ వార్డు పికెట్ రామ్ నగర్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే కంటోన్మెంట్‌లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా దశాల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, వార్డు అధ్యక్షులు రాజ మల్లేశ్, బిజెపి నాయకులు టోపీ శంకర్, ప్రేమ్ కుమార్ సిరీస్, నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్‌లో రిజర్వేషన్లు లేకుండా చేసేకుట్ర

-మందకృష్ణమాదిగపై ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆరోపణ

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:

మానువాద బిజెపి పార్టీతో కుమ్మక్కై దేశంలోని దళిత వర్గాలకు భవిష్యత్‌లో రిజర్వేషన్లు లేకుండా చేసే కుట్రలో మందకృష్ణ మాదిగ భాగమువుతన్నారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య ఆరోపించారు. సోమవారం జాతీయ కార్యాలయంలో వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీధర్ రావులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ దేశంలోలోని చాలా మంది మాదిగలు సైతం వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారన్నారు. కాన్షీరాంయ మాయావతి, రామ్‌విలాస్ పాశ్వాన్ ,చంద్రశేఖర్ ఆజాద్‌లాంటి వారు కూడా వర్గీకరణను సమర్థించలేదని వారు మేధావులు కాదా అని ప్రశ్నించారు. ఈనే పథ్యంలో వివేక్‌వెంకటస్వామి తో సహా ఆంధ్ర, తెలంగాణలో ఉన్న మాల ఎంపిలు, ప్రజా ప్రతినిధులపై మంద కృష్ణ విషయం కక్కడం తగదన్నారు. రిజర్వేషన్లను నాలుగైదు గ్రూపులుగా విభజిస్తే ఆయా గ్రూపుల్లో ఉన్న అక్షరా

సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీధర్‌రావు తదితరులు

స్యత లేని అభివృద్ధి చెందని కులాలకు, కుటుంబాలకు కొద్దిశాతమే ఉన్న అవకాశంలో సమాన వృద్ధి ఎలా సాధ్య మన్నారు. వర్గీకరణ అనేది అంతిమంగా రిజర్వేషన్ల రద్దు కు ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. బిజెపి, చంద్ర బాబు నాయుడు ఉచ్చులోనుంచి మందకృష్ణ బయటకి వ చ్చి ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలని చెన్నయ్య పిలు పునిచ్చారు. ఈవిలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు తాలూక రాజేష్, బైండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, కమల్, రాకేష్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : కార్పొరేటర్

పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

నిజాంపేట్, ఆగస్ట్ 12, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని కార్పొరేటర్ చిట్ల దివాకర్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 డివిజన్ ఎన్నారై కాలనీలో చాలా రోజులు నుండి వర్షాకాలం వచ్చినప్పుడు ఆ వర్షపు నీటితో ఇబ్బందిపడుతున్నా అక్కడ కాలనీ ప్రజలకు పరిష్కారం దిశగా సోమవారం వర్షనీరు అండర్‌లైన్ పైపు ద్వారా పంపించేందుకు కార్పొరేటర్ చిట్ల దివాకర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

డ్రగ్స్‌నివారణపై పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌గుప్త

ఆప్జల్‌గంజ్,ఆగస్టు12ప్రభాతవార్త: డ్రగ్స్ నిర్మూలించేందుకు గాను ప్రతి ఒకరు ప్రభుత్వానికి సహకరించాలని గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు.సోమవారం కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌గుప్త,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ వద్దు,ఆరోగ్యమే ముద్దు అనే గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూలంగా యువత తమ వీలువైనజీవితాన్ని కోల్పొతుందన్నారు.డ్రగ్స్‌కు దూరం ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రెడ్ అంబులెన్స్ దోపిడీని నిలుపుదల చేయాలని ఆందోళన..

పంజగుట్ట, ఆగస్టు 12 (ప్రభాతవార్త):

చైనా ఏజంట్ అయిన రెడ్ అంబులెన్స్‌కు హైదరాబాద్‌లో అన్ని ఆసుపత్రులలో అనుమతులు ఇవ్వడం దారుణమని హైదరాబాద్ ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ అధ్యక్షుడు నక్కా మహేష్ ఆరోపించారు. సోమవారం ఎర్రమంజిల్ నిమ్స్ పక్కన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు అన్నీ దాదాపుగా రెడ్ అంబులెన్స్ వారితో టైఅప్ పెట్టుకున్నాయని, దీనివలన తమకు ఉపాధి కోల్పోయిందన్నారు. మొత్తం ఆసుపత్రుల కేసులన్నీ రెడ్ అంబులెన్స్ వారి సేవలనే ఉపయోగించుకోవడం వల్ల తమ అంబులెన్స్‌లకు ఈఎమ్ఐలు కూడా కట్టుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గత ప్రభుత్వ హయాంలో కీలక నేత పీఏ ఒకరు వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే మంత్రులు పొంగులేటి, దామోదరరాజనర్సింహలను కలసి విన్నవించామని వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో తమకు సహకరించాలని లేకుంటే తమకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని వారు తెలిపారు. ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంబులెన్స్ ల యజమానులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని పూర్తి చేస్తున్నాం

- మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్

మణికొండ మున్సిపాలిటీలోని 15.వ,వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ నరేందర్ ముదిరాజ్

నార్సింగి, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నింటిని పూర్తి చేస్తున్నామని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 15.వ, వార్డులో రూ.48లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డితో కలిసి చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేశామని, సీసీ రోడ్డులు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజి, స్మశాన వాటికలు, ఓపెన్ జిమ్‌లు, పార్కులలో అనేక సదుపాయాలు కల్పించామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల,మత, పార్టీలకు అతీతంగా సమస్య పరిష్కారమే ధ్యేయంగా నిధులు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దోలు శ్రీరాములు, యాలాల నరేష్, ముత్యాలు, తాజుద్దీన్, సాయిరెడ్డి,శ్రవణ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సి కాలనీలో సిసి కెమెరాలు పెట్టించిన సాగర్‌గౌడ్

బండ్లగూడ కార్పొరేషన్‌లోని ఎన్ఎఫ్‌సి కాలనీలో 30.సిసి కెమెరాలు ఫిట్ చేయిస్తున్న కార్పొరేటర్ సాగర్‌గౌడ్.

నార్సింగి, ఆగస్టు 12 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సి కాలనలో ప్రజల భద్రత కోసమే రూ.3.5లక్షలను వెచ్చించి 30.సిసి కెమెరాలు ఏర్పాటు చేయించామని కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఎన్ఎఫ్‌సి కాలనీ ప్రతినిధులతో సాగర్ గౌడ్ సమావేశమై కాలనీలోని అన్ని ప్రధాన కూడళ్లు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఫిటింగ్ చేయించడం జరుగుతుందని, కెమెరాలు, వైరింగ్, మానిటర్లు, ఇంటర్‌నెట్ అన్ని వసతులు నేనే భరిస్తున్నానని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కాలనీ వాసులకు ఇచ్చిన హామీని పూర్తి చేశామని సాగర్‌గౌడ్ పేర్కొన్నారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులు, మంచినీటి పైప్‌లైన్ పనులు, వీధి దీపాలు వంటి మౌళిక వసతులను పూర్తి చేయించామన్నారు. 20.వ,వార్డు పరిధిలో ఏ సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకు రావాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తానని స్పష్టం చేశారు. ఒక్కో సీసీ కెమెరా 100.మంది పోలీసులతో సమానంగా నిఘా పెడుతుందన్నారు. ఎక్కడ సిసి కెమెరాలున్నాయో అక్కడ దొంగతనాలు, దోపిడీలు, ఇతర క్రైమ్‌లన్నీ తగ్గిపోయాయన్నారు. అందుకే ప్రజలకు భద్రత ఉందన్న భరోసాను కల్పించేందుకు సీసీ కెమెరాలు ఫిటింగ్ చేయించామని కార్పొరేటర్ సాగర్‌గౌడ్ స్పష్టం చేశారు.

మాణిక్యనగర్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ డివిజన్ మానిఖ్యనగర్ సంక్షేమ సంఘా నూతన కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవమైంది. సంక్షమ్ణ సంఘ అధ్యక్షులుగా మూడవసారి ఏగ్రీవంగా అధ్యక్షులుగా మహేశ్, ప్రధానకార్యదర్శిగా ఖలీల్‌లను కాలనీ ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాగరాజు, క్రియాశీలక అధ్యక్షులుగా రాజేశ్, కోశాధికారిగా జె.రాజేశ్, సలహాదారులుగా ప్రవీణ్‌కుమార్, సురేశ్, బాల్‌రాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన సంక్షేమసంఘ ప్రతినిధులు స్థానిక శాసన సభ్యులు కె.పి.వివేకానంద్, కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌లను కలిసి కాలనీ సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

మలక్‌పేట ఇన్స్‌స్పెక్టర్‌గా పిడమర్తి నరేష్

మలక్‌పేట ఆగస్టు 12 ప్రభాతవార్త: మలక్‌పేట పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్గా పిడమర్తి నరేష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న పిడమర్తి నరేష్ మలక్‌పేట పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు. అదేవిధంగా విధులు నిర్వహిస్తున్న జి.శ్రీనివాస్ సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. మలక్‌పేట ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పెడమర్తి నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటమే పోలీసుల కర్తవ్యం అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

స్కూల్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తా : ఎమ్మెల్యే తలసాని

బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త

బేగంపేట స్వామి రామానంద తీర్థ మెమోరియల్ స్కూల్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.సోమవారం బేగంపేట లోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్‌లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్కును ఆయన ఎమ్మెల్సీ సురభి వాణీదేవితో కల్సి ప్రారంభించారు.ముందుగా స్కూలు ఆవరణలోని మాజీ ప్రధాని భారతరత్న పీ.వీ.నర్సింహారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించిన అనంతరం తలసాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అభివృద్ధికి విద్య ఎంతో ప్రధానమైందని అన్నారు.మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు ఆధ్వర్యంలో ఎంతో మందికి స్వామి రామానంద తీర్థ మెమోరియల్ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దారని,వివరించారు.స్కూలు అభివృద్ధి విషయంలో కానీ,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో

స్వామి రామానందతీర్థలో చిల్డ్రన్స్ పార్కును ప్రారంభిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.

కానీ తన వంతు పూర్తి సహాయ సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి,మెమోరియల్ సభ్యులు చంద్రశేఖర్ ,శేఖర్ మారంరాజు,శానిటేషన్ డిఈ శ్రీనివాస్,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు శ్రీహరి, డి.వి. నరేందర్,శేఖర్,వాహెద్,ఆరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:

విద్యతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని విద్యార్థులు హక్కుల సాధనకై విద్యార్థి దశనుంచే ఉద్యమబాట పట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని వివేకానంద డిగ్రీ కాలేజీలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. విద్యాహక్కు చట్టం అమలు చేయకపోవడంతో విద్యావ్యవస్థ మొత్తం కార్పొరేట్ మయం అవుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ విద్యకు ధీటుగా ప్రత్యేకమైన నైపుణ్యం కలిగిన కోర్సులు ,ఆధునిక టెక్నాలజీ ,ఇంటర్నేషనల్ సిలబస్ విద్యార్థులకు అందివ్వాలన్నారు. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల మోడల్ స్కూల్స్, ఇంటర్,డిగ్రీ, పీజీ తదితర కోర్సులకు ,అడిషనల్ సెక్షన్లు కేటాయించి సీట్లు ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా డిగ్రీ కాలేజీ పూర్వక ప్రిన్సి పల్ సుఖన్య, నూతన ప్రిన్సిపల్ ప్రభును కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు నీల వెంకటేష్, సతీష్, రాందేవ్, బలరామ్ , కోటేశ్వరి, శివ, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం లేకుండా సెక్యులరిజం ఉనికిలో ఉండదు

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మ

సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం లేకుండా సెక్యులరిజం ఉనికిలో ఉండదని, దేశంలో రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ నియంతృత్వ సర్కార్‌లో రాజ్యాంగం, ప్రజాస్వామ్యంతోపాటు మానవ హక్కులు, జీవించే హక్కుతోసహ ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడ్డాయని, దేశంలో ఎవరు సురక్షితంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలు జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అధ్యక్షతన జరిగాయి. తొలుత సీనియర్ నాయకురాలు అరుట్ల సుశీలదేవి అరుణ పతాకాన్ని ఎగర వేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఇ.టి.నర్సింహ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ధరల పెరుగుదలతో సామన్య ప్రజల జీవితాలు అతలాకుతలం అయినాయని గ్యాస్, డిజీల్, పెట్రోల్ తదితర నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరగడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మోదీ తన కార్పోరేట్ మిత్రుల కోసం పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ద్రవ్యోల్బణం అదుపు చేయడంలో ఉద్యోగాలు సృష్టించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజల సొమ్మును మోదీ ప్రభుత్వం దోచుకుంటున్నదని ఆరోపించారు. వంద సంవత్సరాల దోపిడీ, వివక్ష, మతోన్మాదానికి వ్యతిరేకంగా, హక్కులు, నిజమైన ప్రజాస్వామ్య సమాజం కోసం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, అద్భుతమైన పోరాటాలు, గణనీయమైన విజయాల చరిత్ర ఉందని, విప్లవ వారసత్వం కలిగిన సిపిఐని పునరుజ్జీవింపజేయడంతోపాటు బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పార్టీ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్‌పావని, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, జిల్లా సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, సభ్యులు నళిని, నెర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న ఇ.టి.నర్సింహ్మ. చిత్రంలో ప్రేమ్‌పావని, ఛాయాదేవి, వెంకటేష్ తదితరులు

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ-గాజులరామారం సర్కిల్-26 GHMC

నిట్ నం. & తేదీ: 07/DB/EE/GJRM/సర్కిల్-26/GHMC/2024-25, తేదీ: 09.08.2024
పని పేరు: అభివృద్ధి మరియు జంక్షన్ పెంపుదల, సిసి రోడ్లు వేయుట, అంచనా మొత్తం రూ.లక్షలలో: రూ.96.50 లక్షలు. ప్రారంభ తేదీ, సమయం: 12.08.2024 మ.3.00 గం. బిడ్ స్వీకరణలకు చివరి తేదీ, సమయం: 21.08.2024 మ.3.30 గం. EE పేరు, చిరునామా: EE, గాజుల రామారం, సర్కిల్-26, GHMC, 9849906776. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజుల రామారం సర్కిల్, GHMC
DIPR.No.2761-PP/CL/Advt/1/2024-25, తేదీ: 12.08.2024

రిటైర్డ్ డిఎస్పీ బంటు రాములు,బేరి రాంచెందర్,బందయ్యలను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు

పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా

విశ్రాంత డిఎస్పీ బంటు రాములు

పూడూరు, ఆగష్టు 12, ప్రభారవార్త ; పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని విశ్రాంత డిఎస్పీ,దాత బంటు రాములు పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని కడ్మూర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు విద్యావాలంటీర్లను అందిస్తున్న విశ్రాంత డిఎస్పీ బంటు రాములును సోమవారం ఉపాధ్యాయులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాములు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతిఒక్కరి సహాకారం అవసరమన్నారు.తాను కడుపేద రికంలో ఉండి విద్యాభ్యాసంకోసం చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నానని గుర్తు చేశారు.తన మరణానంతరం కూడా తన తల్లిదండ్రులపేరుపై నడుపుతున్న వెంకటయ్య,జయమ్మల చారిట్రబుల్ ట్రస్టుద్వారా సేవలు అందించేందుకు తన కుమారులకు సూచించినట్లు వివరించారు.బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రాంచెదర్‌యాదవ్ మాట్లాడుతూ కన్నతల్లిని,జన్మనిచ్చిన భూమిని మరువకూడదన్న ఉద్దేశం తో విశ్రాంత డిఎస్పీ బంటు రాములు పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమన్నారు.ప్రధానోపాధ్యాయులు మోజెస్, మాజీ ప్రధానోపాధ్యాయులు క్రిష్ణ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఇతర వసతుల కల్పనకు ఆర్థికసహాకా రాన్ని అందిస్తామని దాతలు మెుర్రి చిన్నబందయ్య,పోలీస్ మల్లేష్‌లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంపత్,నగేష్,అనూష,నాయకులు ఎస్డ ిగౌస్, అబ్జల్, వెంకట్‌స్వామిగౌడ్, పోచయ్య, శ్రీనివాస్, వెంకట్‌కుమార్‌గౌడ్, శ్రీశైలం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిసిలకు హామీ ఇచ్చిన అమలు చేయాలి

రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్

పూడూరు, ఆగష్టు 12, ప్రభారవార్త ; కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బిసిలకు హామీ ఇచ్చిన 42శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రాంచెందర్‌యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు జిల్లా పరిషత్తు ఆవరణలో గ్రామ స్తులతో కలిసి బిసి రిజర్వేషన్ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమీషన్ ద్వారా గతంలో బిసిలకు 27శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయన్నారు. ప్రస్తుతం దామాషా ప్రకారంగా బిసిలకు 42శాతాన్ని రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,అదే విధంగా 40సూత్రాలను అమలు పరుచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల మండల్ డేగా వారోత్సవాలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సాయన్న,రిటైర్డు డిఎస్పీ రాములు,వివిధ పార్టీల నాయకులు వెంకట్‌కుమార్‌గౌడ్,అనంతయ్య,శ్రీనివాస్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్

కడ్తాల్,ఆగష్టు 12 ప్రభాతవార్త : టిఎస్ యుటిఎఫ్ కడ్తాల్ మండల శాఖ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనం ముందు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఉపాధ్యాయులతో కలిసి ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. గోపాల్‌నాయక్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ సంఘం దేశ వ్యాప్తంగా టీచర్ల సమస్యలపై పోరాడుతుందని వారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ. మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షురాలు కౌసల్య, కోశాధికారి విజయ్‌కుమార్, యుటిఎఫ్ నాయకులు భాగ్యలక్ష్మి, రవిందర్‌రెడ్డి, బుచ్చమ్మ, నర్సింగరావు, భాగ్యమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేత

ఎలక్ట్రికల్ అధికారి నరెందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

కడ్తాల్,ఆగష్ట 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని తండా రైతులు సోమవారం సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి మండల కేంద్రంలో విద్యుత్ అధికారి నరెందర్‌కు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గురించి వినతి పత్రం సమర్పించారు. గతంలో రైతులు 16 డిడిలు కట్టారు. లో ఓల్టేజి సమస్య ఉన్నందున రైతుల పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులు 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో భాస్కర్, శ్రీను, శంకర్, రవి, డాక్య బాలు, హన్మా పాల్గొన్నారు.

మొగిలిగిద్ద గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ దామోదర్

మర్కుక్, ఆగస్టు 12 (ప్రభాతవార్త): గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. సోమ వారం మండలంలోని దామరకుంట గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ నేరాలు, దొంగతనాలు జరుగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గంజాయి, పేకాట ఆడినట్లయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, ఎవరైనా గుట్కాలు, మత్తు పదార్థాలు అమ్మినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే రోడ్డు నిబంధనలు తప్పనిసరి పాటించాలని గ్రామస్తులకు సూచించారు.

ఉపాధి హామీపనులను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దశంకరంపేట, ఆగస్టు12 ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకంలో ఉన్న పనులను రైతులు, ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా పేర్కొన్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్‌లో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన ఫారంపాడ్, హార్టికల్చర్ ప్లాంటేషన్ తదితర పనులను ఆమె పరిశీలించారు.

పట్టణ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అమోఘం

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) : పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మొట్ట మొదటి సారి ఎన్నడూ లేనివిధంగా షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో అందరిని భాగస్వాములను చేస్తూ అందరి గురుతర బాధ్యతను పెంచుతున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యతో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీశ్వ కిష్టయ్య, బీజేపీ నేత అందె బాబయ్యలకు, మేధావులకు, అన్ని ప్రజా సంఘాల నాయకులతో పాటు తదితర నేతలకు శ్రీ దుర్గా మాత మోటార్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచూరి విజయేందర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ చౌరస్తా సుందరీకరణ అదేవిధంగా విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలందరిని భాగస్వాములను చేస్తూ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అభివృద్ధి చేసి చూపించాలనే పట్టుదలతో పటిష్టమైనటువంటి ఆలోచన విధానంతో భేషజాలలు పక్కన పెట్టి ఆత్మీయంగా అందరినీ పలకరించి అభివృద్ధిలో అందరి సూచన సలహాలను పాటిస్తూ, అభివృద్ధిలో ప్రజలందరూ సహకరించాలని కోరుతు సరికొత్త ఒరవడి సృష్టిస్తున్న మన ఎమ్మెల్యే శంకర్‌తో పాటు అభివృద్ధికి సహకరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలకు మరొక్కసారి అసోసియేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ చూరస్తా సుందరీకరణ జరిగి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైతే షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి పథంలో తొలి అడుగు వేస్తుందని అన్నారు. ఇప్పుడు అందరి భాగస్వామ్యం సహకారాం అవసరమవుతుందని అందరూ కలిసి కట్టుగా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన నాడే నియోజకవర్గ అభివృద్ధి సైతం సులవుగా, మారుతుందని ప్రజలందరూ కోరుతున్నారని వారి కోరిక మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిస్వార్థంగా పనిచేస్తూ సఫలీకృతం అవుతున్నారని అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ పార్టీలతో పాటు మిగతా పార్టీలు కూడా ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మిగతా విపక్ష నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో పాటు పలు శాఖల చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు అందరూ ఈ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా అభివృద్ధికి అందరు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా అన్ని రాజకీయపార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు మేధావులు, భవన యజమానులు, అందరూ ప్రభుత్వానికి అండదండగా నిలవాలని కోరారు.

శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.51 వేల విరాళం



50వేల విరాళం అందజేస్తున్న చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి

షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త : మొగిలిగిద్ద గ్రామంలో నూతనం గా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి 51వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆయన తండ్రి చల్లా నర్సింహ్మారెడ్డి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని లింగారెడ్డిగూడలోని తన స్వగృహంలో అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్‌రెడ్డిని

జాతీయ జెండాను గౌరవించని వారు దేశంలో ఉండడం అవసరమా : ఎంపి రఘునందన్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జాతీయ జెండాను గౌరవించని వారు దేశంలో ఉండడం అవసరమా అని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి బిజెపైఎం జిల్లా అధ్య క్షుడు నీలం దినేష్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని ప్రదర్శించారు. పాత బస్టాండు సర్కిల్ వద్ద నిర్వ హించిన కార్యక్రమంలో ఎంపి మాట్లాడారు. స్వాతంత్ర్య వచ్చి ఏడున్నర దశాబ్దాలు అవుతున్నం దున ప్రతి వ్యక్తి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని తెలి పారు. బంగ్లాదేశ్ ప్రధాని దేశానికి వచ్చి శరణు కోరుతుందంటే దేశ బలమేంటో అర్థం చేసు కోవాలన్నారు. 140 కోట్ల మంది ప్రజలు జాతీయ జెండా తమ ఇంటిపై ఎగురవేయాలన్నారు. ఏ దుర్మార్గుడు అయితే జాతీయజెండా ఎగుర వేయ పాలస్తీనా జిందాబాద్ అని పార్లమెంటులో నినాదాలు చేస్తాడో అలాంటి వాళ్లని దేశంలో పోటీ చేయకుండా ఉండేం దుకు చట్టం తేవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, అంబటి బాలేష్ గౌడ్, రామచంద్రరావు, రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, విభీషన్‌రెడ్డి, నరేష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు మిద్దె రవి, మహిళా నాయకురాలు సంతోషి తదితరులు సిద్దిపేట నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సక్షమంలో హైదారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హన్మంతరావు పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కౌన్సిలర్ రియాజ్, పార్టీ నాయకులు సాకి అనంద్, బుచ్చిరెడ్డి, అలకుంట మహేందర్,సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌కు వైద్య బ్రహ్మ అవార్డు అందజేత

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12,ప్రభాతవార్త : సిద్దిపేట లోహిత్ సాయి ఆసుపత్రి నిర్వాహకుడు లాప్రోస్కోపిక్, జనరల్ సర్జన్ డాక్టర్ అమిరిశెట్ట భాస్కర్‌కు వైద్య బ్రహ్మ బిరుదు అందుకున్నారు. లలిత కళా సమాఖ్య సేవా సామాజికి సంస్కృత సంస్థ హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో గల హరిహర కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ చేసిన సామాజిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలకు గానూ వైద్య బ్రహ్మ బిరుదు అందజేశారు. సుమారు వందకు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. స్వర్ణ కంకణము మెడల్‌తో పాటు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో సంస్థ అధ్యక్షులు లయన్ విజయకుమార్, కార్యదర్శి మహేంద్రవాద వెంకటేశ్వరావు, వివిధ రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకే ఆటల పోటీలు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త : విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేంకుకే ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేముల గణేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్‌కళాశాలలో స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థు లకు ముందస్తు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ విద్యార్థుల్లో ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు వారిలో ఉన్న ప్రతిభను బయటకు తీసేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృదం సుజాత,రాజేంద్రప్రసాద్,సమత,మనుషతో పాటు అధ్యాపక బృధం అరుణతో పాటు తదితరులు ఉన్నారు.

గజ్వేల్ బంద్‌ను విజయవంతం చేయాలి

గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త): గజ్వేల్ బంద్‌ను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధరం గురువారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసనగా, అక్కడఉన్న హిం దువులకు మద్దతుగా గజ్వేల్ బంద్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ ఐక్యత ర్యాలీలో హిందువులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయా లని అన్నారు. ఈ బంద్‌కు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్, రోహిత్, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

నియోజవకర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్, ఆగస్టు 12,ప్రభాతవార్త : రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్‌లు పిట్ల కనకయ్య, కోటగిరి పాపయ్య, వార్డు మాజీ సభ్యులు ఎల్లం, గోపాని చంద్రం, వజ్రవ్వ, రైతు సంఘం ఉపాధ్యక్షులు జగన్‌రెడ్డి, నాయకులు లింగవ్వ, నిర్మలా, నర్సవ్వ, రాజులతో పాటు 200 మంది బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి హరికృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు దుర్గయ్య, అంజిరెడ్డి, రాములుర, రాజ్‌మహ్మద్, మహేందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, శ్రీకాంత్, సదాశివరెడ్డి, బుచ్చిరెడ్డి, కలీం, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తంజుముల్ మజీద్ కమిటీ చైర్మన్‌గా మతిన్ ఎన్నిక

గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):

గజ్వేల్ పట్టణంలో తంజుముల్ మజీద్ కమిటీ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠభరితంగా సాగాయి. వారం రోజుల నుండి స్థానిక సంస్థల ఎన్నికలను తలపించే రీతిలో అభ్యర్థులు విస్తృత స్థాయి ప్రచా రం నిర్వహించారు. పాత మజీద్ వద్ద పోలింగ్ నిర్వహించగా తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్ష నిగా సయ్యద్ మతీన్ 1143 ఓట్లు సాధించి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సయ్యద్ మతీన్‌తోపాటు హైదర్ ఎక్బాల్ పోటీపడగా మొత్తం 1203 ఓట్లకు గానూ సయ్యద్ మతీన్‌కు 1143 ఓట్లు రాగా సమీప అభ్యర్థి ఎక్బాల్‌కు 54 ఓట్లు, 6 చెల్లని ఓట్లు పోలయినట్లు ఎన్నికల అధికారులు గుర్తించారు. మజీద్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ మతీన్ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లింల సంక్షేమానికి కృషిచేస్తానని, వివిధ మజీదుల్లో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తా నన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి సహకారంతో పేద ముస్లింల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి సయ్యద్ మతీన్‌ను శాలువాతో సన్మానించారు. ఆయనతోపాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సి పల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ మాజీచైర్మన్లు సాజిద్‌బేగ్, సయ్యద్ యూసుఫొద్దీన్, జాఫర్‌ఖాన్, నాయకులు జహీర్, రియాజ్, గౌసొద్దీన్, సర్దార్‌ఖాన్, సమీర్, ఆరిఫ్, వజీర్‌ఖాన్, శివారెడ్డి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సందీప్‌రెడ్డి, మోహన్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు. సయ్యద్ మతీన్ గెలుపొందడంతో మైనార్టీ నాయకులు పట్టణంలో పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

సమరశీల ఉద్యమాల సారథి ఎఐఎస్ఎఫ్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

మరశీల ఉద్యమాలసారథి అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) అని ఆ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.సోమవారం రోజున ఎఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా పవన్ మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి విముక్తి కోసం,దేశానికి స్వతంత్ర్యం తీసుకురావడమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లక్నోలోగల బెనారస్ యూని వర్సిటీలో ఆవిష్కరించిందన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం నాలుగు వేల మంది ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అమరులయ్యారని గుర్తు చేశారు. స్వతంత్ర్యం తర్వాత సైతం 89 సంవత్సరాలుగా చదువుతూ పోరాడు,చదువుకై పోరాడు అనే నినా దంతో నిరంతర పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్థన్,జిల్లా సహాజకార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్,ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు శంకర్ ,సిఐటియూసి నాయకులు లక్ష్మణ్,మిట్టపల్లి సుధాకర్, నాయకులు నవీన్,అనిరుద్, శ్రీనివాస్, రాజేందర్, రమేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం సంఘం జిల్లా సహాయ కార్ యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రాక ముందే ఏర్పడి దేశ స్వతంత్ర్యం కోసం పోరాటాలు నిర్వ హించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు బానోతు నవీన్, అరుణ్, శ్రీనివాస్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి, ఉపాధ్యాయునికి సన్మానం

చిన్నశంకరంపేట, ఆగస్టు 12,ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నాయి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు, పంచాయతీ కార్యదర్శులు బదిలీపైవెళ్లగా వారిని సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి కల్పన బదిలిపై చేగుంట మండలం కొండాపూర్‌కు వెళ్లగా, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి హవేళిఘనపూర్ మండలం ఫరిద్ పూర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వారు బదిలీపై వెళ్తుండగా గ్రామస్తులు బావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్ బంద్ ప్రశాంతం

పట్టణంలో భారీ ర్యాలీ

జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా జహీరాబాద్ పట్టణంలో సోమవారం హిందూ సంఘాలు నిర్వహించిన పట్టణ బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పట్టణంలో హిందూ సంఘాల నాయకులు వ్యాపార సంస్థలను, విద్యా సంస్థలను బంద్ చేయించి పట్టణంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు చేతుల్లో కాషాయ జండాలను పట్టుకుని బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడంతో పట్టణం మారుమ్రోగింది. హిందువులపై దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, వ్యాపారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతి

గజ్వేల్ టౌన్, ఆగస్టు 12 (ప్రభాతవార్త): గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా నేషనల్ లైబ్రేరియన్స్ డేను సోమవారం ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గ్రంథ పాలకులు డాక్టర్ ఆవులపాటి వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి మాట్లాడుతూ ఎస్ఆర్.రంగనాథన్ దేశంలో లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, సీనియర్ అధ్యాపకులు కమలా క్రిష్టియానా, కస్తూరిభాయి, సుజాత, జయరాజు, టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్

కోహెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త : విద్యార్థులు సామాజిక మాధ్య మాలకు దూరంగా ఉండడంతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ సదువాల తిరుపతితో కలసి చట్టాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మ